CAREERS360

PREPARATION Series

# AP SSC TELUGU

## Question Bank & Model Paper 2024-25

Success Minor Languages

# ద్వితీయభాష – తెలుగు

| క్రమ సంఖ్య | తేది/వారం | సెషన్ / పీరియడ్ | పునశ్చరణ చేయవలసిన అంశము | పరీక్ష |
|---|---|---|---|---|
| 1. | 3.12.2024 | 3 | కల్యాణం– మీరు చూసిన వివాహ ఘట్టాన్ని సొంతమాటల్లో వ్రాయండి & వ్యాకరణాంశాలు | |
| 2. | 5.12.2024 | స్టడీ అవర్ | సంజయరాయబారం<br>1. పాండవులు కౌరవులు మధ్యయుద్ధవాతావరణం నెలకొనడానికి కారణాలు 2. రాయబారి లక్షణాలు<br>3. అన్నింటికంటే ధర్మం శ్రేష్ఠమైనది అని ధర్మరాజు ఎందుకు అన్నాడు? & వ్యాకరణాంశాలు | |
| 3. | 6.12.2024 | 4 | 1. నవోదయం పాఠం సారాంశం వ్రాయండి<br>2. తెలుగు వాకిళ్ళలో తొలికోడికూసింది – మీరేమి గ్రహించారు<br>3. చిమ్మచీకటి రాత్రి శిథిలమైపోయింది అని కవి అనడంలో ఉద్దేశ్యం ఏమిటి? & వ్యాకరణాంశాలు | |
| 4. | 7.12.2024 | 2 | మొద్దబ్బాయిలూ మహామేధావులే<br>1. రాతిబసవడు, చెక్క బసవడు జీవితాలు మారడానికి కారణాలు రాయండి.<br>2. సంస్కృతంలో వ్యాసం రాయమంటే గిడ్‌గిడ్ అని పదిపుటలు రాసిన సుబ్రహ్మణ్యం మహా విద్వాంసుడు ఎలా అయ్యాడు & వ్యాకరణాంశాలు | |
| 5. | 8.12.2024 | 1,2 | భాగవత రత్నాలు<br>1. అతిథి దేవోభవ<br>2. మాట తిరుగలేని వారు ఎవరు? ఎందుకట్లా అని ఉంటారు?<br>3. చదువగ వలయును జనులకు అనేపద్యంపై మీ అభిప్రాయం వ్రాయండి & వ్యాకరణాంశాలు | |
| 6. | 11.12.2024 | 3,4 Reflection time | సమ్మేటివ్ – 1 పునశ్చరణ | |
| 7. | 12.12.2024 | స్టడీ | సమ్మేటివ్ – 1 పునశ్చరణ | |
| 8. | 19.12.2024 | Reflection time | పిసినారి<br>1. వరవిక్రయం నాటకంలో లింగరాజు స్వభావం<br>2. వ్యాకరణాంశాలు | |
| 9. | 20.12.2024 | 4 | పిసినారి<br>1. ధనం మూలం ఇదం జగత్ అనే మాటలో వాస్తవం ఎంత చర్చించండి<br>2. వరకట్నం విషయంలో తల్లిదండ్రులు ఎలా ఆలోచిస్తారు? & వ్యాకరణాంశాలు | |

| క్రమ సంఖ్య | తేది/వారం | సెషన్ / పీరియడ్ | పునశ్చరణ చేయవలసిన అంశము | పరీక్ష |
|---|---|---|---|---|
| 10. | 21.12.2024 | 2 | మనిషీ! మనిషీ!<br>మనిషీ - మనిషీ కవిత సారాంశాన్ని మీసొంత మాటల్లో రాయండి. | |
| 11. | 24.12.2024 | 3 | మనిషీ-మనిషీ<br>1. సూర్యుణ్ణి ఆదర్శంగా తీసుకోవాలి అని కవి ఎందుకు అన్నాడు?<br>2. "చెట్టు పిట్టలకు ఎగరడం నేర్పింది" అంటే మీరు ఏమి గ్రహించారు. | |
| 12. | 26.12.2024 | Morning స్టడీ అవర్ | జానపద నృత్య సంగీతాలు<br>1. జానపదనృత్య సంగీతాలలో గొప్పతనం వివరిస్తూ వ్యాసం రాయండి.<br>& వ్యాకరణాంశాలు | |
| 13. | 27.12.2025 | 4 | 1. జానపద కళల వలనే భారత భాగవత, రామాయణాలు ప్రజలందరికి చేరినాయని మీరు ఎలా చెప్పగలరు!<br>2. జానపద సంగీతాన్ని దేశీయ సంగీతం అని ఎందుకు అంటారు<br>& వ్యాకరణాంశాలు | |
| 14. | 28.12.2025 | 2 | శతకమాధురి<br>1. మీరు ఎవరిని ప్రత్యక్షదైవాలుగా భావిస్తారు & వ్యాకరణాంశాలు | |
| 15. | 31.12.2025 | 3 | 1. తల్లిదైవంతో సమానం దీన్ని మీరెలా సమర్థిస్తారు!<br>2. గురువును ఆశ్రయించడం వల్ల ప్రయోజనం ఏమిటి & వ్యాకరణాంశాలు | |
| 16. | 2.1.2025 | Morning StudyHour Evening reflection time | మాట్లాడే నాగలి<br>మూగజీవాల మీద ప్రేమ ఎందుకు చూపాలి? & వ్యాకరణాంశాలు | |
| 17. | 3.1.2025 | 4 | 1. కన్నన్ స్థానంలో నువ్వు ఉంటే ఏం చేస్తావు!<br>2. క్రయపత్రం అంటే ఏమిటి! ఏ సందర్భాల్లో దీనిని ఉపయోగిస్తారు!<br>& వ్యాకరణాంశాలు | |
| 18. | 4.1.2025 | 2 | ఎం.ఎస్.సుబ్బులక్ష్మి సంగీతసాధన<br>ఎం.ఎస్.సుబ్బులక్ష్మి సినీ జీవితం | |
| 19. | 5.1.2025 | 3,4 | 1. కంచర్ల గోపన్న రామదాసుగా మారిన విధానం రాయండి.<br>2. అక్కన్న, మాదన్నల గురించి వ్రాయండి. | |
| 20. | 7.1.2025 | 3 | 1. షహనాయ్ షహెన్‌షా<br>2. షహనాయ్ షహెన్‌షా బాలాజీ మందిరం సంఘటన | |
| 21. | 9.1.2025 | Morning StudyHour Evening reflection time | గౌతమ బుద్ధుడు<br>1. గౌతమబుద్ధుని గుణగణాలు<br>2. బుద్ధుని బోధనలు | |

SCERT-AP

| క్రమ సంఖ్య | తేది/వారం | సెషన్ / పీరియడ్ | పునశ్చరణ చేయవలసిన అంశము | పరీక్ష |
|---|---|---|---|---|
| 22. | 10.1.2025 | 4 | ఉపవాచకం పునశ్చరణ | |
| 23. | 11.1.2025 | 4 | చదువని వాడజ్ఞుండగు - పద్యం<br>బ్రతకవచ్చుగాక - పద్యం<br>వ్యాకరణాంశాలు - అర్థాలు | |
| 24. | 12.1.2025 | 4 | అతిథి జనంబుల భక్తిన్ - పద్యంలో ప్రశ్నలు<br>పరహితము సేయునెవ్వడు - పద్యంలో ప్రశ్నలు<br>వ్యాకరణాంశాలు - కాలాలు రకాలు | |
| 25. | 16.1.2025 | 4 | భాగవతరత్నాలు పునశ్చరణ<br>& వ్యాకరణాంశాలు - అర్థాలు, కాలాలు<br>పరహితం లేఖ | |
| 26. | 17.1.2025 | 4 | మొద్దబ్బాయిలూ మహామేధావులే!<br>రాతిబసవడు, చెక్క బసవడు జీవితాలు మారిపోవడానికి కారణాలు<br>& వ్యాకరణాంశాలు, వాక్యభేదాలు | |
| 27. | 18.1.2025 | 4 | సంస్కృతంలో రైలు మీద వ్యాసం రాయమంటే "గిడ్ గిడ్" అని రాసిన సుబ్రహ్మణ్యం మహావిద్వాంసుడు ఎలా అయ్యాడు!<br>వ్యాకరణాంశాలు - పర్యాయపదాలు | |
| 28. | 19.1.2025 | 4 | 1. అవసరమైనపుడు చెప్పే మంచిమాట ఎంతో మేలు చేస్తుంది. పాఠం ఆధారంగా దీన్ని మీరు ఎలా సమర్థిస్తారు!<br>వ్యాకరణాంశాలు - ప్రకృతి - వికృతి | |
| 29. | 21.1.2025 | 3 | మొద్దబ్బాయిలూ మహామేధావులే పునశ్చరణ<br>వ్యాకరణాంశాలు - వాక్యభేదాలు, పర్యాయపదాలు, ప్రకృతి-వికృతులు | |
| 30. | 23.1.2025 | Morning StudyHour Evening reflection time | నవోదయం<br>"నవోదయం" అనే శీర్షిక ఈ పాఠానికి తగిన విధంగా ఉందా? కారణాలతో వివరించండి.<br>వ్యాకరణాంశాలు భాషా భాగాలు<br>చదువులో వెనకబడిన మిత్రుణ్ణి నిరుత్సాహపడగూడదని ప్రోత్సహిస్తూ ఒక లేఖ రాయండి. | |
| 31. | 24.1.2025 | 4 | 1. తెలుగు వాకిళ్ళలో తొలికోడికూసింది అనే వాక్యం ద్వారా మీరేమి గ్రహించారు!<br>2. చిమ్మ చీకటిరాత్రి శిథిలమైపోయింది అని కవి అనడంలో ఉద్దేశ్యం ఏమిటి!<br>వ్యారణాంశాలు : వచనాలు | |
| 32. | 25.1.2025 | 3 | నవోదయం - పునశ్చరణ<br>వ్యాకరణాంశాలు - భాషా భాగాలు, వచనాలు | |

SCERT-AP

| క్రమ సంఖ్య | తేదీ/వారం | సెషన్ / పీరియడ్ | పునశ్చరణ చేయవలసిన అంశము | పరీక్ష |
|---|---|---|---|---|
| 33. | 28.1.2025 | 3 | సంజయరాయబారం<br>1. పాండవులు, కౌరవులు మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడానికి కారణాలు.<br>వ్యాకరణాంశాలు : పురుషలు | |
| 34. | 30.1.2025 | Morning StudyHour Evening reflection time | 1.రాయబారి లక్షణాలు<br>2. ధర్మం అంటే ఏమిటి! అన్నింటికంటే ధర్మం శ్రేష్ఠమైనది అని ఎందుకు అంటారు?<br>వ్యాకరణాంశాలు - వ్యుత్పత్త్యర్థములు | |
| 35. | 31.1.2025 | 4 | సంజయరాయబారం - పునశ్చరణ<br>వ్యాకరణాంశాలు - పురుషలు, వ్యుత్పత్త్యర్థములు | |
| 36. | 1.2.2025 | 2 | కల్యాణం<br>మీరు చూసిన వివాహ ఘట్టాన్ని మీసొంత మాటల్లో వ్రాయండి.<br>వ్యాకరణాంశాలు - అలంకారములు | |
| 37. | 2.2.2025 | 3,4 | ఇతరుల మేలు కోరడం ఆవశ్యకతను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.<br>వ్యాకరణాంశాలు - సొంతవాక్యాలు | |
| 38. | 4.2.2025 | 3 | కల్యాణం - పునశ్చరణ, లేఖ, వ్యాకరణాంశాలు | |
| 39. | 6.2.2025 | Morning StudyHour Evening reflection time | పిసినారి<br>లింగరాజు స్వభావం వర్ణించండి.<br>వ్యాకరణాంశాలు - పదాలు విడదీయుట | |
| 40. | 7.2.2025 | 4 | 1. "ధనం మూలం ఇదం జగత్" అనే మాటలో వాస్తవం ఎంత చర్చించండి.<br>2. వరకట్నం విషయంలో తల్లిదండ్రులు ఎలా ఆలోచిస్తారు? | |
| 41. | 8.2.2025 | 2 | పిసినారి - పునశ్చరణ, వ్యాకరణాంశాలు పదాలు విడదీయుట | |
| 42. | 11.2.2025 | 3 | మనిషీ - మనిషీ<br>1. మనిషీ - మనిషీ కవిత సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.<br>వ్యాకరణాంశాలు - వ్యతిరేకపదాలు | |
| 43. | 13.2.2025 | Morning StudyHour Fullday | 1. సూర్యుణ్ణి, ఆదర్శంగా తీసుకోవాలి అని కవి ఎందుకు అన్నారు?<br>2. చెట్టు పిట్టలకు ఎగరడం నేర్పింది అంటే మీరు ఏమి గ్రహించారు?<br>వ్యాకరణాంశాలు - సమాసాలు | |
| 44. | 14.2.2025 | 4 | మనిషీ - మనిషీ! పునశ్చరణ<br>వ్యాకరణాంశాలు - వ్యతిరేకపదాలు, సమాసాలు | |



SCERT-AP

| క్రమ సంఖ్య | తేది/వారం | సెషన్ / పీరియడ్ | పునశ్చరణ చేయవలసిన అంశము | పరీక్ష |
|---|---|---|---|---|
| 45. | 21.2.2025 | 4 | జానపద నృత్య సంగీతాలు<br>జానపద కళల వల్లనే భారత, భాగవత, రామాయణాలు ప్రజలందరికీ చేరినాయని మీరు ఎలా గ్రహిస్తారు? | |
| 46. | 22.2.2025 | 3 | శతక మాధురి<br>1. మీరు ఎవరిని ప్రత్యక్షదైవాలుగా భావిస్తారు? ఎందుకు?<br>2. "తల్లి దైవంతో సమానం" దీన్ని మీరెలా సమర్థిస్తారు? | |
| 47. | 25.2.2025 | 3 | మాట్లాడే నాగలి<br>1. కన్నన్ స్థానంలో నువ్వు ఉంటే ఏం చేస్తావు?<br>2. క్రయ పత్రం అంటే ఏమిటి? | |
| 48 | 27.2.2025 | Morning StudyHour Evening reflection time | పద్యాలు & వ్యాకరణాంశాలు | |
| 49. | 28.2.2025 | 4 | గద్యాలు & వ్యాకరణాంశాలు<br>2వ పాఠంలో గద్యం<br>" "<br>" " | |
| 50. | 1.3.2025 | 2 | లేఖలు, వ్యాకరణాంశాలు | |
| 51. | 6.3.2025 | Morning StudyHour Fullday 1,2 | పద్యభాగం (ప్రశ్నలు & వ్యాకరణాంశాలు) | |
| 52. | 9.3.2025 | 1,2 | గద్యభాగం ప్రశ్నలు & వ్యాకరణాంశాలు | |
| | | | | |

SCERT-AP

# ద్వితీయ భాష - తెలుగు - పదవ తరగతి

**1. భాగవత రత్నాలు** **8 మార్కుల ప్రశ్నలు :**

1. "అతిథిదేవోభవ" దీనిని సమర్థిస్తూ రాయండి.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. మాట తిరుగ లేని వారు ఎవరు? ఎందుకు అట్లా అని ఉంటారు ?
2. "చదువగ వలయును జనులకు" అనే పద్యం చదివారు కదా! దీనిపై మీ అభిప్రాయం రాయండి.

**2. మొద్దబ్బాయిలూ మహా మేధావులే** **8 మార్కుల ప్రశ్నలు :**

1. రాతి బసవడు రామాచార్లు, చెక్క బసవడు సుబ్రహ్మణ్యం జీవితాలు మారిపోవడానికి కారణాలు ఏమిటి ? వారి నుండి విద్యార్థులు గ్రహించాల్సిన విషయాలు ఏమిటి ?

**4 మార్కుల ప్రశ్నలు :**

1. సంస్కృతంలో వ్యాసం రాయమంటే "గిడ్ గిడ్" అని 10 పుటలు రాసిన సుబ్రహ్మణ్యం మహా విద్వాంసుడు ఎలా అయ్యాడు ?
2. "అవసరమైనప్పుడు చెప్పే మంచి మాట ఎంతో మేలు చేస్తుంది" పాఠం ఆధారంగా దీన్ని మీరు ఎలా సమర్థిస్తారు ?

**3.నవోదయం** **8 మార్కుల ప్రశ్నలు :**

1. "నవోదయం" అనే శీర్షిక ఈ పాఠానికి తగిన విధంగా ఉందా ? కారణాలతో వివరించండి.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. "తెలుగు వాకిళ్ళలో తొలికోడి కూసింది" అనే వాక్యం ద్వారా మీరేమి గ్రహించారు ?
2. "చిమ్మచీకటి రాత్రి శిథిలమై పోయింది" అని కవి అనడంలో ఉద్దేశ్యం ఏమిటి ?

**4. సంజయ రాయబారం** **8 మార్కుల ప్రశ్నలు :**

1. పాండవులు కౌరవుల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడానికి గల కారణాలు ఏమిటి ?

**4 మార్కుల ప్రశ్నలు :**

1. రాయబారం అంటే ఏమిటి? యుద్ధ నివారణ కోసం రాయబారిగా వెళ్లే వారికి ఉండవలసిన లక్షణాలు రాయండి.
2. ధర్మం అంటే ఏమిటి? ఆపద్ధర్మం అంటే ఏమిటి? అన్నింటి కంటే ధర్మం శ్రేష్ఠమైనదని ధర్మరాజు ఎందుకు అన్నారు?

**5. కల్యాణం** **8 మార్కుల ప్రశ్నలు :**

1. మీరు చూసిన వివాహ ఘట్టాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

**6. పిసినారి** **8 మార్కుల ప్రశ్నలు :**

1. వరవిక్రయం నాటకంలో లింగరాజు స్వభావం వర్ణించండి.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. "ధనం మూలం ఇదం జగత్" అనే మాటలో వాస్తవం ఎంత చర్చించండి.
2. వరకట్నం విషయంలో తల్లిదండ్రులు ఎలా ఆలోచిస్తారు ?

SCERT-AP

### 7. మనిషీ-మనిషీ

**8 మార్కుల ప్రశ్నలు :**

1. మనిషీ - మనిషీ కవిత సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. సూర్యుణ్ణి ఆదర్శంగా తీసుకోవాలి అని కవి ఎందుకు అన్నాడు ?
2. "చెట్టు పిట్టలకు ఎగరడం నేర్పింది" అంటే మీరు ఏమి గ్రహించారు ?

### 8. జానపద నృత్య సంగీతాలు

**8 మార్కుల ప్రశ్నలు :**

1. జానపద నృత్య సంగీతాలలోని గొప్పదనం వివరిస్తూ వ్యాసం రాయండి.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. జానపద కళల వల్లనే భారత, భాగవత, రామాయణాలు ప్రజలందరికీ చేరినాయని మీరు ఎలా చెప్పగలరు ?
2. జానపద సంగీతాన్ని దేశీయ సంగీతం అని ఎందుకు అన్నారు ?

### 9 శతక మాధురి

**8 మార్కుల ప్రశ్నలు :**

1. మీరు ఎవరిని ప్రత్యక్షదైవాలుగా భావిస్తారు? ఎందుకు? సొంతమాటల్లో రాయండి?

**4 మార్కుల ప్రశ్నలు :**

1. "తల్లి దైవంతో సమానం" దీన్ని మీరు ఎలా సమర్థిస్తారు ?
2. గురువును ఆశ్రయించడం వల్ల ప్రయోజనం ఏమిటి? మీ మాటల్లో రాయండి.

### 10. మాట్లాడే నాగలి

**8 మార్కుల ప్రశ్నలు :**

1. మూగ జీవాల మీద ప్రేమ ఎందుకు చూపాలి ?

**4 మార్కుల ప్రశ్నలు :**

1. కన్నన్ స్థానంలో నువ్వు ఉంటే ఏం చేస్తావు ?
2. క్రయపత్రం అంటే ఏమిటి? ఏ సందర్భాలలో దీనిని ఉపయోగిస్తారు ?

### పరిచిత పద్యాలు

**8 మార్కులు**

1. చదువనివాడజ్ఞుండగు
   జదివిన సదసద్వివేక చతురత గలుగున్
   జదువగ వలయును జనులకు
   జదివించెద నార్యులొద్ద జదువుము తండ్రీ!
2. బ్రతుక వచ్చు గాక బహుబంధనములైన
   వచ్చుగాక లేమి వచ్చు గాక
   జీవ ధనములైన జెడు గాక పడుగాక
   మాట దిరగలేరు మానధనులు
3. అతిథి జనంబుల భక్తిన్
   సతతము బూజించి యుచిత సత్కారము లు



SCERT-AP

న్నతి నడుపు సజ్జనులు శా
శ్వత కీర్తులు ధరణి బడయ జాలుదు రనఘా !

4. పరహితము సేయునెవ్వడు
పరమహితుండగును భూతపంచకమునకున్
బరహితమె పరమ ధర్మము
పరహితునకు నెదురు లేదు పర్వేందుముఖీ !

Note :

ప్రశ్నపత్రంలో పద్యం ఇవ్వబడుతుంది.
పద్యం క్రింద నాలుగు ప్రశ్నలు ఇవ్వబడతాయి.
విద్యార్థులు ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయాలి.

**పరిచిత గద్యాలు 8 మార్కులు**

1. నేను నాలో ఉన్నట్లు చెప్పుకునే సుగుణాలు .......... (మొద్దబ్బాయిలూ మహా మేధావులే)
2. ధర్మరాజు వేద వేదాంగాలు .......... (సంజయ రాయభారం)
3. ఒక పండుగ రోజు ఆశ్రమంలో సేవ చేస్తున్న .......... (మాట్లాడే నాగలి)

Note : గద్యం చదవండి ఇచ్చిన నాలుగు ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.

**లేఖలు – 8 మార్కులు**

1. ఇతరుల మేలు కోరడం ఆవశ్యకతను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.
2. చదువులో వెనుకబడిన మిత్రునికి నిరుత్సాహపడకూడదని ప్రోత్సహిస్తూ లేఖ రాయండి.
3. "మనిషీ – మనిషీ" కవిత సరళ పదాలతో చదవగానే అర్థమయ్యేలా ఉంది కదా ! ఈ కవిత రాసిన కవి ఇస్మాయిల్ ను ప్రశంసిస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి.

**ఉపవాచకం – 4 మార్కులు**

1. ఎం.ఎస్ సుబ్బులక్ష్మి : 1. ఎం.ఎస్ సుబ్బులక్ష్మి సంగీత సాధన గురించి రాయండి.
   2. ఎం.ఎస్ సుబ్బులక్ష్మి సినీ జీవితం గురించి రాయండి.

2. కంచర్ల గోపన్న : 1. కంచర్ల గోపన్న రామదాసుగా మారిన విధానం గురించి రాయండి.
   2. అక్కన్న, మాదన్నల గురించి రాయండి.

3. షహనాయి షహెన్‌షా : 1. షహనాయి షహెన్‌షా యొక్క బాలాజీ మందిరం సంఘటన

4. గౌతమ బుద్ధుడు : 1. గౌతమ బుద్ధుని గుణగణాలు గురించి రాయండి.
   2.బుద్ధుని బోధలు రాయండి.



SCERT-AP

**వ్యాకరణాంశాలు - 12 మార్కులు + 4 = 16 మా**

**1. అర్థాలు:**

1. లేమి = పేదరికం
2. తృణము = గడ్డి
3. ప్రాలు = బియ్యం
4. సతి = భార్య
5. కరము = చేయి
6. ఆపదలు = కష్టాలు
7. ధరణి = భూమి, నేల
8. ఫణి = పాము
9. లేమ = స్త్రీ
10. వాంఛ = కోరిక

మొదలైనవి

**2. కాలాలు :** 1. భూతకాలం 2. వర్తమాన కాలం 3. భవిష్యత్ కాలం

**3. వాక్య భేదాలు**

1. ప్రశ్నార్థక వాక్యం
2. ఆశ్చర్యార్థక వాక్యం
3. సామర్థ్యార్థక వాక్యం
4. ఆశీరర్థక వాక్యం
5. నిషేధార్థక వాక్యం.. మొదలైనవి

**4. పర్యాయపదాలు:**

1. కరం = చేయి హస్తం
2. చీకటి = అంధకారం, తిమిరం, తమస్సు
3. మాత = జనని, తల్లి, అమ్మ, అంబ
4. స్నేహం = చెలిమి, మైత్రి,

మొదలైనవి

**5/6 ప్రకృతి - వికృతి**

1. కథ - కత
2. ధర్మం - దమ్మం
3. విద్య - విద్దె
4. రాత్రి - రాతిరి
5. సంతోషం - సంతసం
6. కన్య - కన్నె
7. గౌరవం - గారవం

మొదలైనవి


SCERT-AP

8. కీర్తి - కీరితి
9. త్యాగం - చాగం
10. కవిత -కైత

మొదలైనవి

**7. భాషాభాగాలు :** 1. నామవాచకం 2. సర్వనామం 3. క్రియ 4. విశేషణము 5. అవ్యయం

**8. వచనాలు :** 1. ఏక వచనం 2. బహువచనం

**9. పురుషలు :** 1. ప్రథమ పురుష 2. మధ్యమ పురుష 3. ఉత్తమ పురుష

**10. వ్యుత్పత్త్యర్థాలు**

1. అజాతశత్రువు - శత్రువులు పుట్టని వాడు (ధర్మరాజు)
2. తోయధి - నీటికి నిలయమైనది (సముద్రం)
3. మహాత్ముడు - గొప్ప ఆత్మ కలవాడు (గొప్పవాడు)
4. అతిథి - తిథ్యాది కాలనియమం లేక ఇంటికి భోజనానికి వచ్చేవాడు
5. ముని - మౌనంగా ఉండేవాడు (ఋషి)

మొదలైనవి

**11. అలంకారాలు**

1. అతిశయోక్తి అలంకారం
2. వృత్యానుప్రాస అలంకారం

**12. సొంత వాక్యాలు**

1. చతురత
2. పరహితం
3. మధుర గళం
4. రాగద్వేషాలు
5. హిత బోధలు
6. ఆభరణాలు
7. ఆట పట్టులు
8. ఇంటిల్లపాది

మొదలైనవి

13. పదాలు విడదీయుట

1. ప్రపంచానికంతా - ప్రపంచానికి. + అంతా
2. ప్రజలంతా - ప్రజలు + అంతా
3. చేరినట్లు - చేరిన + అట్లు .....మొదలైనవి

**14. వ్యతిరేక పదాలు**

1. అసత్యం × సత్యం
2. కీర్తి × అపకీర్తి
3. ఉచితం × అనుచితం
4. శాశ్వతం × అశాశ్వతం
5. ధర్మం × అధర్మం
6. నిత్యం × అనిత్యం
7. హితం × అహితం
8. రాత్రి × పగలు
9. మేలు × కీడు .. మొదలైనవి

**15. సమాసాలు**

1. ద్వంద్వ సమాసం
2. ద్విగు సమాసం

SCERT-AP

01T & 02T

# TELUGU (SECOND LANGUAGE)

## తెలుగు (ద్వితీయ భాష)

## మాదిరి ప్రశ్న పత్రము -2024-25

## (Model Question Paper - 1)

**తరగతి: 10** **గరిష్ఠ మార్కులు: 100** **సమయం: 3 గం. 15 ని॥**

**విద్యార్థులకు సూచనలు:**

1. ప్రశ్నపత్రంలో నాలుగు విభాగాలుంటాయి
2. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని. లు, జవాబులు రాయడానికి 3 గం॥లు సమయం ఉంటుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.

## విభాగం - 1

**ఈ క్రింది ప్రశ్నలకు సరైన సమాధానములు గుర్తించి, రాయండి.** 12x1=12మా

1. ప్రాలు ఉడికితే అన్నం అవుతుంది. (గీత గీసిన పదం - అర్థం గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| బియ్యం | సగ్గుబియ్యం | సేమ్యా |

2. రేష్మ పాఠం చదివింది. (ఈ వాక్యం ఏ కాలానికి చెందినదో గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| భవిష్యత్‌కాలం | భూతకాలం | వర్తమానకాలం |

3. బాజిబాబు వేగంగా పరుగెత్తగలడు. (ఈ వాక్యం ఏ అర్థాన్ని తెలిపే వాక్యమో గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| నిషేధార్థక | సామర్థ్యార్థక | ఆశీరర్థక |

4. స్నేహం చిరకాలం నిలిచి ఉంటుంది. (గీత గీసిన పదానికి సరిపోయే పర్యాయపదం గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| చెలిమి | వైరం | కోపం |

5. విద్యార్థులు ప్రతిరోజూ కథలు చదవాలి. (గీత గీసిన పదంకు సరిపోయే వికృతి పదం గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| వాత | కత | వెత |

6. తెలుగు కైతలు అందంగా ఉంటాయి. (గీత గీసిన పదంకు సరిపోయే ప్రకృతి పదం గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| కవిత | పాట | గేయం |

7. ప్రహ్లాదుడు మంచి వాడు. (గీత గీసిన పదం ఏ భాషాభాగమో గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| సర్వనామం | క్రియ | నామవాచకం |

8. కుక్క విశ్వాసం గల జంతువు. గీత గీసిన పదానికి బహువచన రూపం గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| సిక్కలు | కుక్కలు | రెక్కలు |

SCERT-AP

9. అతను బాగా చదువుతాడు. (ఈ వాక్యం ఏ పురుషకు చెందినదో గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| ఉత్తమపురుష | మధ్యమపురుష | ప్రథమపురుష |

10. "నీటికి నిలయమైంది." అను వ్యుత్పత్త్యర్థం గల పదం గుర్తించి రాయండి.

| | | |
|---|---|---|
| తోయధి | నది | చెరువు |

11. ఈ నగరంలో భవనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. (ఈ వాక్యంలో ఏ అలంకారం ఉందో గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| ఉపమా | వృత్త్యనుప్రాస | అతిశయోక్తి |

12. చతురత (ఈ పదంతో సొంతవాక్యం రాయండి.)

## విభాగం - 2

**ఈ క్రింది ప్రశ్నలకు సరైన సమాధానములు గుర్తించి, రాయండి.** 4x2=8మా

13. ఈ క్రింది పేరా చదివి, ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు వ్రాయండి.

ఇల్లు సుఖసంతోషాలకు నిలయం. తల్లిదండ్రులు, పిల్లలు కలసి ఉండే ఒక అందమైన ఆత్మీయ ప్రదేశం. సామాజిక, మానసిక శాస్త్రవేత్తల అభిప్రాయంలో" ఒకే గొడుగు నీడలో ఉంటూ, మానసిక, ఆర్థిక సహకారాలు అందించుకుంటూ కలసి మెలసి ఉండే సమూహమే కుటుంబం." కాలాలు మారినా, ఏళ్ళు గడిచినా భారతదేశంలో ఇప్పటికీ కుటుంబ వ్యవస్థ నిలిచి ఉన్నది. విశ్వసనీయత, సమగ్రత, ఏకత అనే మూడు స్థంబాలు మీద మన కుటుంబ వ్యవస్థ ఆధారపడి ఉన్నది. అందరి సుఖంలో నా సుఖం ఉంది. వారి కోసమే నా జీవితం" అనే త్యాగ భావన భారతీయ కుటుంబానికి ప్రాతిపదిక. సమాజంలో కుటుంబమే అత్యంత కీలకమైనది. అందుకే ప్రతి ఒక్కరూ కుటుంబ విలువలు కాపాడుకుందాం. ప్రపంచానికంతా భారతీయ కుటుంబ వ్యవస్థ ఆదర్శంగా ఉండటం ఆనందదాయకం.

**ప్రశ్నలు**

అ. "ప్రపంచానికంతా" ఈ పదం విడదీయండి.

ఆ. సుఖం x ……………… వ్యతిరేక పదం రాయండి.

ఇ. "కుటుంబం" - ఈ పదానికి బహువచనం రాయండి.

ఈ. తల్లిదండ్రులు" - ఏ సమాసపదమే రాయండి.

14. ఈ క్రింది గద్యాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానములు రాయండి. 4x2=8మా

ఒక పండుగ రోజు ఆశ్రమంలో సేవ చేస్తున్న ఒక ముసలమ్మ హాలుకు ఎదురుగా ఉన్న గడపల క్రింద ఉన్న నేల మీద ముగ్గులు వేస్తుంది. అది రమణ మహర్షిగారి కంట పడింది. పాటీ! అని భగవాన్ పిలువగా ఎంతో సంతోషంగా భగవాన్ దగ్గరకు వచ్చిందామె ఇదిగో అవ్వా! కష్టపడి ముగ్గులు పెడుతున్నావుగాని అది బియ్యపు పిండేనా? అన్నారు భగవాన్. కాదు! రాతిముగ్గే అంది. ఆ అవ్వ. అయ్యో! చీమలకైనా ఉపయోగం

ఉండదే. ముగ్గులు పెట్టడం అంటే చీమలకు ఆహారం వేయడం అన్నమాట. ఆ ధర్మం విడిచి పెట్టి అచ్చంగా రాతిముగ్గే పెడితే చీమలు ఆ పక్కకేరావు. ఒకవేళ వచ్చినా ఆ ఘాటుకు చచ్చిపోతాయి కూడా. ఎందుకది? కొంచమైనా బియ్యపు పిండిని చేర్చుకోండి అని సెలవిచ్చారు భగవాన్. ఆ మాటలు విన్నవారు ఒకరు "ధనుర్మాసంలో ముగ్గులు అధికంగా పెట్టడం చీమలకు ఆహారం వెయ్యడం కోసమేనా! అన్నారు. ఆ! కాకపోతే మరేమి? కొత్త ధాన్యం వచ్చిన సంబరంతో రంగవల్లులు తీర్చి చీమలకు ఆహారం వేస్తారన్నమాట. పెద్దలు నిర్ణయించిన ఆచారాలన్నీ జీవకారుణ్యంతో కూడినవే! ఇప్పుడవి పాటించే దెవరు? అలంకారానికి ఏదో చేస్తారంతే" అన్నారు భగవాన్.

**ప్రశ్నలు**

అ. ముగ్గులు పెట్టడంలో ఆంతర్యం ఏమిటి?

ఆ. పూర్వాచారాలు పాటించాలి. ఎందుకు?

ఇ. ఆశ్రమంలో ముగ్గులు వేస్తున్నది ఎవరు?

ఈ. ఏ మాసంలో ముగ్గులు అధికంగా పెడతారు?

15. ఈ క్రింది గద్యాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానములు రాయండి. 4x2=8మా

తెలుగు సాహిత్యంలో రాయల వారి కాలాన్ని ప్రబంధయుగం అంటారు. రాయల వారు ఆముక్తమాల్యద అనే గ్రంథాన్ని రచించారు. రాయల వారి ఆస్థానంలో అష్టదిగ్గజకవులు ఉండేవారు. శ్రీకృష్ణదేవరాయల వారి శైలిలో ప్రకృతి వర్ణనలు ఉంటాయి. శ్రీకృష్ణదేవరాయులు తుళువ వంశానికి చెందిన రాజు. వీరు విజయనగర సామ్రాజ్యాన్ని పాలించారు.

**ప్రశ్నలు**

అ. ఎవరి కాలాన్ని ప్రబంధ యుగం అంటారు. ( )

ఎ. రాయలు బి. నన్నయ సి. తిక్కన డి. ఎర్రన

ఆ. రాయల వారు రచించిన గ్రంథం పేరు రాయండి. ( )

ఎ. హరివంశం బి. భాగవతం సి. కన్యాశుల్కం డి. ఆముక్తమాల్యద

ఇ. రాయల వారి ఆస్థానంలో ఏకవులు ఉండేవారు. ( )

ఎ. అష్టదిగ్గజ కవులు బి. భావకవులు
సి. విప్లవకవులు డి. హాస్యకవులు

ఈ. రాయల వారి సామ్రాజ్యం పేరు ఏమిటి? ( )

ఎ. విజయనగరం బి. విజయవాడ
సి. కర్నూలు డి. తిరుపతి

16. ఈ క్రింది పద్యాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానములు రాయండి. 4x2=8మా

బ్రతుకవచ్చుగాక బహు బంధనములైన
వచ్చుగాక లేమి వచ్చుగాక
జీవ ధనముపైన జెడుగాక పడుగాక
మాట దిరుగలేరు మానధనులు

**ప్రశ్నలు**

అ. మాట తిరుగలేని వారు ఎవరు?

ఆ. బంధనములు అనగా ఏమిటి?

ఇ. "మానధనులు" లఘువు, గురువులను గుర్తించండి.

ఈ. లేమి x ............ వ్యతిరేకపదం రాయండి.

17. ఈ క్రింది పద్యాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించండి. 4x2=8మా

వేరు పురుగు చేరి వృక్షంబు చెరచును
చీడ పురుగు జేరి చెట్టు జెఱచు
కుత్సితుండు చేరి గుణవంతుజెఱచురా
విశ్వదాభిరామ వినురవేమ.

**ప్రశ్నలు**

అ. వేరు పురుగు దేనిని పాడు చేస్తుంది? ( )
ఎ. వృక్షం బి. చెట్టు సి. గోడ ఈ. మొక్క

ఆ. చెట్టును పాడు చేసే పురుగు ఏది? ( )
ఎ. పేడ బి. చీడ సి. జాడ ఈ. బద్దె

ఇ. కుత్సితుండు ఎవరిని చెడగొడతాడు? ( )
ఎ. గుణవంతుడు బి. చెడ్డవాడు సి. పేదవాడు ఈ. ధనికుడు

ఈ. ఈ పద్యం ఏ శతకంలోనిది? ( )
ఎ. కుమార బి. భాస్కర సి. సుమతీ ఈ. వేమన

## విభాగం - 3

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానములు రాయండి.** 6x4=24మా

18. మీరు చూసిన వివాహ ఘట్టాన్ని గురించి రాయండి.

19. "తల్లి దైవంతో సమానం" దీన్ని మీరెలా సమర్థిస్తారు?

SCERT-AP

20. “అవసరమైనపుడు చెప్పే మంచి మాట ఎంతో మేలు చేస్తుంది”. దీన్ని మీరెలా సమర్థిస్తారు?

21. జానపద సంగీతాన్ని దేశీయ సంగీతం అని ఎందుకు అంటారు?

22. కంచెర్ల గోపన్న రామదాసుగా మారిన విధానం రాయండి.

23. బుద్ధుని బోధలు రాయండి.

## విభాగం - 4

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పదివాక్యాల్లో సమాధానం రాయండి.** 1x8=8మా

24. “అతిథి దేవోభవ” దీనిని సమర్థిస్తూ రాయండి.

(లేదా)

నవోదయం అనే పాఠ్యాంశం ద్వారా మీరేమి గ్రహించారో రాయండి.

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పదివాక్యాల్లో సమాధానం రాయండి.** 1x8=8మా

25. పాండవులు, కౌరవుల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడానికి గల కారణాలు రాయండి.

(లేదా)

వరవిక్రయం నాటకంలో లింగరాజు స్వభావాన్ని గురించి రాయండి.

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పదివాక్యాల్లో సమాధానం రాయండి.** 1x8=8మా

26. ఇతరుల మేలు కోరడం ఆవశ్యకతను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

“మనిషీ-మనిషీ” కవిత రాసిన కవి ఇస్మాయిల్‌ను ప్రశంసిస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి.

SCERT-AP

01T & 02T

# TELUGU (SECOND LANGUAGE)

## తెలుగు (ద్వితీయ భాష)

## మాదిరి ప్రశ్న పత్రము –2024–25

## (Model Question Paper - 2)

**తరగతి: 10** **గరిష్ఠ మార్కులు: 100** **సమయం: 3 గం. 15 ని॥**

**విద్యార్థులకు సూచనలు:**

1. ప్రశ్నపత్రంలో నాలుగు విభాగాలుంటాయి
2. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని. లు, జవాబులు రాయడానికి 3 గం॥లు సమయం ఉంటుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.

## విభాగం – 1

**ఈ క్రింది ప్రశ్నలకు సరైన సమాధానములు గుర్తించి, రాయండి.** 12x1=12మా

1. కరమున కంకణమ్ములు మ్రోవుచున్నవి. (గీత గీసిన పదం – అర్థం గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| భూమి | నెమలి | చేయి |

2. మాస్టారు పాఠం చెబుతున్నారు. (ఈ వాక్యం ఏ కాలానికి చెందినదో గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| భూతకాలం | వర్తమానకాలం | భవిష్యత్‌కాలం |

3. రవి మోటారు బండి నడిపగలడు. (ఈ వాక్యం ఏ అర్థాన్ని తెలిపే వాక్యమో గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| ప్రార్థనార్థకం | సామర్థ్యార్థకం | ప్రశ్నార్థకం |

4. మాత అందరికీ మాతే (గీత గీసిన పదానికి కింది వానిలో సరిపోయే పర్యాయపదాలు గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| తండ్రి, పిత | తల్లి, అమ్మ | గురువు, ఉపాధ్యాయుడు |

5. రాత్రికి రారాజు చంద్రుడు (గీత గీసిన పదంకు సరిపోయే వికృతి పదం గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| రాయి | రదీ | రాతిరి |

6. విద్దె నెరుంగనివాడు వింత పశువు (గీత గీసిన పదంకు సరిపోయే ప్రకృతి పదం గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| మిద్దె | పద్యం | విద్య |

7. లలిత బంగారు ఛాయలో మెరుస్తుంది. (గీత గీసిన పదం ఏ భాషాభాగమో గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| నామవాచకం | సర్వనామం | విశేషణం |

8. పురోహితులు మంత్రాలు చదువుచున్నారు. (గీత గీసిన పదానికి ఏకవచన రూపం గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| పురోహితురాలు | పురోహితుడు | పురోహితరాండ్రు |

SCERT-AP

9. ఆయన స్వార్థం ఎరుగని వాడు. (ఈ వాక్యం ఏ పురుషకు చెందినదో గుర్తించి రాయండి.)

| ప్రథమపురుష | మధ్యమపురుష | ఉత్తమపురుష |
|---|---|---|

10. "గొప్ప ఆత్మకలవాడు" అను వ్యుత్పత్త్యర్థం గల పదం గుర్తించి రాయండి.

| ముని | మహాత్ముడు | అతిథి |
|---|---|---|

11. "వారు వేరు వేరు రారే రాక పోరే" (ఈ వాక్యంలో ఏ అలంకారం ఉందో గుర్తించి రాయండి.)

| అతిశయోక్తి | వృత్త్యనుప్రాస | ఉపమ |
|---|---|---|

12. హితబోధలు (ఈ పదంతో సొంతవాక్యం రాయండి.)

## విభాగం - 2

**ఈ క్రింది ప్రశ్నలకు సరైన సమాధానములు గుర్తించి, రాయండి.** 4x2=8మా

13. ఈ క్రింది పేరా చదివి, ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు వ్రాయండి.

దశరథుడు ధర్మపరాయణుడు. పుత్రులు లేరనే బాధ నిత్యం దశరథుని, అతని ముగ్గురు భార్యలను కలచివేస్తూ ఉండేది. అందుకు ఋష్యశృంగుడు అనే ముని చేత పుత్రకామేష్టి యాగం జరిపించుకుంటే సంతానం కలుగుతుందని తెలిసి యాగాన్ని పూర్తి చేస్తాడు. దశరథుడు. దాని ఫలితంగా దశరథునికి నలుగురు కుమారులు కలిగారు. అందులో రాముడు పెద్దవాడు. లక్ష్మణ, భరత, శతృఘ్నులు రాముని సోదరులు. సోదరులు నలుగురు ఐకమత్యంగా తండ్రి ఆజ్ఞను అనుసరిస్తూ లోకానికి ఆదర్శప్రాయంగా నిలిచారు.

**ప్రశ్నలు**

అ. 'ధర్మం' పదానికి వ్యతిరేకపదం రాయండి.

ఆ. 'ముని' అనే పదానికి వ్యుత్పత్త్యర్థాన్ని రాయండి.

ఇ. పై పేరా ఆధారంగా ద్విగు సమాస పదాన్ని గుర్తించి రాయండి.

ఈ. 'కుమారుడు' పదానికి బహువచన పదం ఏది?

14. ఈ క్రింది గద్యాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానములు రాయండి. 4x2=8మా

ధర్మరాజు వేదవేదాంగాలు అధ్యయనం చేసి రాజసూయాది సత్క్రతువులు సాగించినవాడు. చతురంగ బల సమన్వితుడు అయిన శాంతంగా తమ రాజ్యం తమకు లభిస్తే యుద్ధం అవసరంలేదు అంటున్నాడు. తాతతండ్రులు నేర్పిన క్షాత్ర ధర్మాన్ని పాలించటం కోసమే అది కోరుతున్నాడు. ఇంతకూ నువ్వు యుద్ధం యుద్ధం అంటున్నావే! యుద్ధం క్షాత్ర ధర్మం కాదంటావా! శత్రువులకు భయపడి పారిపోవడం వీర ధర్మమా! అదేదో నువ్వు చెబితే వినాలని కుతూహలపడుతున్నాను. ప్రజలు ధర్మమార్గం తప్పకుండా చూడవలసిన ప్రభువు తాను ముందుగా ధర్మవర్తనుడు కావాలి. ధర్మవ్రతులనే న్యాయాధిపతులుగా నియోగించాలి. క్రూరులను దండించాలి. కౌరవులు చేయని క్రూరకార్యం లేదు.

SCERT-AP

**ప్రశ్నలు**

అ. ధర్మరాజు ఏమి కోరుకుంటున్నాడు?

ఆ. ప్రభువు ఎలా ఉండాలి?

ఇ. న్యాయాధిపతులుగా ఎవరిని నియోగించాలి?

ఈ. క్రూరకార్యం చేసేది ఎవరు?

15. ఈ క్రింది గద్యాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానములు రాయండి. 4x2=8మా

తెలుగు అంజంత భాష. తెలుగు వర్ణమాల నందు 56 అక్షరములు కలవు. అందులో అచ్చులు 'అ' నుండి 'ఔ' వరకు 16 అక్షరాలు ఉంటాయి. అలాగే హల్లులు 'క' నుండి 'హ' వరకు 37 అక్షరాలు ఉంటాయి. మిగిలిన మూడు ఉభయాక్షరాలు (ం, ఁ, ః). తెలుగు భాషను ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని కూడా పిలుస్తారు. తెలుగులో పురాణం, ఇతిహాసం, కథ, నవల మొ॥ ఎన్నో సాహితీ ప్రక్రియలు కలవు. తెలుగులో మొదటిగా కావ్యాన్ని రచించిన వారు నన్నయ. అందుకే నన్నయను ఆదికవి అని పిలుస్తారు.

**ప్రశ్నలు**

అ. తెలుగు భాషకు ఎన్ని అక్షరాలు కలవు ( )

ఎ. 26 బి. 36 సి. 56 డి. 46

ఆ. 'తెలుగు' ఎటువంటి భాష? ( )

ఎ. అజంత బి. హలంత సి. సందిగ్ధ డి. ఏదీకాదు

ఇ. తెలుగు భాషనందు హల్లులు ఏవి? ( )

ఎ. అ–ఔ బి. క – హ సి. ం,ఁ,ః డి. పైవన్నీ

ఈ. 'ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్" అని పిలువబడిన భాష ఏది? ( )

ఎ. ఇటలీ బి. తెలుగు సి. హిందీ డి. తమిళం

16. ఈ క్రింది పద్యాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానములు రాయండి. 4x2=8మా

అతిథి జనంబుల భక్తిన్
సతతము ఁబూజించి యుచిత సత్కారము లు
న్నతి నడుపు సజ్జనులు శా
శ్వత కీర్తులు ధరణిఁబడయ ఁజాలుదురనఘా!

**ప్రశ్నలు**

అ. 'ధరణి' అనగా అర్థం?

ఆ. 'భక్తి' వికృతి ఏది?

ఇ. 'సజ్జనుడు' బహువచనం ఏది?

ఈ. ధరణిపై శ్వాశత కీర్తి పొందువారు ఎవరు?



SCERT-AP

17. ఈ క్రింది పద్యాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించండి. 4x2=8మా

కష్టపెట్టబోకు కన్నతల్లి మనసు
నష్టపెట్టబోకు నాన్న పనులు
తల్లిదండ్రులన్న దైవసన్నిభులురా!
లలిత సుగుణజాల తెలుగుబాల!

**ప్రశ్నలు**

అ. ఎవరి మనసు కష్టపెట్ట కూడదు ( )

ఎ. తల్లి బి. తండ్రి సి. గురువు ఈ. మిత్రుడు

ఆ. ఎవరి పనులకు నష్టం కలిగించకూడదు? ( )

ఎ. తండ్రి బి. తల్లి సి. శత్రువు ఈ. మిత్రుడు

ఇ. దైవసమానులు ఎవరు? ( )

ఎ. భార్యాపిల్లలు బి. తల్లిదండ్రులు సి. అన్నదమ్ములు ఈ. స్నేహితులు

ఈ. పై పద్యం ఏ శతకంలోనిది? ( )

ఎ. వేమన బి. భాస్కరా సి. తెలుగుబాల ఈ. తెలుగుపూలు

## విభాగం – 3

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానములు రాయండి.** 6x4=24మా

18. మాట తిరుగలేని వారు ఎవరు? ఎందుకు అట్లా అని ఉంటారు?

19. మీరు చూసిన వివాహ ఘట్టాన్ని గురించి ఐదు వాక్యాలు రాయండి.

20. జానపద సంగీతాన్ని దేశీయ సంగీతం అని ఎందుకు అంటారు?

21. కన్నన్ స్థానంలో నీవుంటే ఏం చేస్తావు?

22. అక్కన్న, మాదన్నల గురించి వ్రాయండి.

23. గౌతమ బుద్ధుని గుణగణాలు ఏవి?

## విభాగం – 4

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పదివాక్యాల్లో సమాధానం రాయండి.** 1x8=8మా

24. “నవోదయం” అనే శీర్షిక పాఠానికి తగిన విధంగా ఉందా?కారణాలు తెల్పండి.

(లేదా)

మీరు ఎవరిని ప్రత్యక్షదైవాలుగా భావిస్తారు? ఎందుకు? సొంతమాటల్లో రాయండి.

SCERT-AP

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పదివాక్యాల్లో సమాధానం రాయండి.** 1x8=8మా

25. రాతి బసవడు రామాచార్లు, చెక్కబసవడు సుబ్రహ్మణ్యం జీవితాలు మారిపోవడానికి కారణాలు ఏమిటి? వారి నుండి విద్యార్థులు గ్రహించాల్సిన విషయాలు ఏవి?

(లేదా)

వర విక్రయం నాటకంలో లింగరాజు పాత్ర స్వభావం వర్ణించండి.

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పదివాక్యాల్లో సమాధానం రాయండి.** 1x8=8మా

26. చదువు విలువను తెలియచేస్తూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

“మనిషీ–మనిషీ” కవిత రాసిన కవి ఇస్మాయిల్‌ను ప్రశంసిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

SCERT-AP

01T & 02T

# TELUGU (SECOND LANGUAGE)

## తెలుగు (ద్వితీయ భాష)

## మాదిరి ప్రశ్న పత్రము -2024-25

## (Model Question Paper - 3)

**తరగతి: 10** **గరిష్ఠ మార్కులు: 100** **సమయం: 3 గం. 15 ని॥**

**విద్యార్థులకు సూచనలు:**

1. ప్రశ్నపత్రంలో నాలుగు విభాగాలుంటాయి
2. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని. లు, జవాబులు రాయడానికి 3 గం॥లు సమయం ఉంటుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.

## విభాగం - 1

**ఈ క్రింది ప్రశ్నలకు సరైన సమాధానములు గుర్తించి, రాయండి.** 12x1=12మా

1. ప్రాలు ఉడికితే అన్నం అవుతుంది. (గీత గీసిన పదం - అర్థం గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| బియ్యం | అమృతం | గోధుమ |

2. రేష్మ ప్రార్థన చదివింది (ఈ వాక్యం ఏ కాలానికి చెందినదో గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| భవిష్యత్‌కాలం | భూతకాలం | వర్తమాన కాలం |

3. మీరు చదువుతున్నారా? (ఈ వాక్యం ఏ అర్థాన్ని తెలిపే వాక్యామో గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| ప్రార్థనార్థకవాక్యం | విధ్యర్థకవాక్యం | ప్రశ్నార్థకవాక్యం |

4. కరంతో పనిచేస్తాము (గీత గీసిన పదానికి సరిపోయే పర్యాయపదం గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| చేయి | కాలు | తల |

5. పిల్లలు కథలంటే ఇష్టపడతారు. (గీత గీసిన పదానికి సరిపోయే వికృతి పదం గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| కత | నాటిక | కవిత్వం |

6. రాతిరి తొందరగా నిద్రపోవడం మంచిది. (గీత గీసిన పదంకు సరిపోయే ప్రకృతి పదం గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| రాత్రి | రజని | రేయి |

7. అతిథులను సన్మానించాలి (ఈ వాక్యంలో క్రియా పదాన్ని గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| అతిథులను | సన్మానించాలి | ఏదీకాదు |

8. గురువు పాఠం బోధించాడు. గీత గీసిన పదానికి బహువచన రూపం గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| గురువుకు | గురువులు | గురువము |

SCERT-AP

9. నేను బడికి వెళ్ళాను (ఈ వాక్యం ఏ పురుషకు చెందినదో గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| మధ్యమపురుష | ప్రథమపురుష | ఉత్తమపురుష |

10. "మౌనంగా ఉండేవాడు" అను వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని గుర్తించి రాయండి.

| | | |
|---|---|---|
| ముని | రాజు | గురువు |

11. ఆ పట్టణంలోని భవనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. (ఈ వాక్యంలో ఏ అలంకారం ఉందో గుర్తించి రాయండి.)

| | | |
|---|---|---|
| వృత్త్యనుప్రాస | అతిశయోక్తి | ఉపమా |

12. ఆభరణాలు (ఈ పదంతో సొంతవాక్యం రాయండి.)

## విభాగం - 2

**ఈ క్రింది ప్రశ్నలకు సరైన సమాధానములు గుర్తించి, రాయండి.** 4x2=8మా

13. ఈ క్రింది పేరా చదివి, ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు వ్రాయండి.

రవీంద్రుడు మహాకవి, గొప్పనాటకకర్త, నవలారచయిత, 'విశ్వకవి'గా పేరు పొందారు. భారత ప్రధాని పండిత్ జవహార్‌లాల్ నెహ్రూ మనదేశంలో ఆధునిక కాలాన్ని గాంధీ - రవీంద్రుల యుగమని పేర్కొన్నారు. వీరి స్వస్థలం కలకత్తా. రవీంద్రనాథ్ ఠాగూర్ 1861వ సంవత్సరంలో మే7వ తేదీన జన్మించారు. తండ్రిపేరు మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్, తల్లిపేరు శారదాదేవి. రవీంద్రుని బాల్యం చాలా చోద్యంగా జరిగింది. అప్పటి కలకత్తా నగరంలో బస్సులు, కార్లు లేవు. శ్రీమంతులు పల్లకిలో, గుర్రపు బళ్లలో తిరిగేవారు. రవి బాల్యంలో 'చాక్లెట్లు' ఎరుగడు. ఇంట్లో ఆముదపు దీపాలు ఉండేవి. పసితనం నుండి రవికి ప్రకృతి అంటే చాలా ఇష్టం. కథలంటే చెవి కోసుకునేవాడు.

### ప్రశ్నలు

అ. బాల్యమంతా - దీనిని విడదీయండి

ఆ. ఇష్టం x .................. వ్యతిరేక పదం రాయండి.

ఇ. కథ - దీనికి బహువచన రూపం ఏది

ఈ. గాంధీరవీంద్రులు - ఇది ఏ సమాసం

14. ఈ క్రింది గద్యాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానములు రాయండి. 4x2=8మా

మన పల్లెలోని ఆటలకు పాటలకు, వీడరాని చుట్టరికం ఉంది. తెలుగు పల్లెల్లో రకరకాల ఆటలు చూడవచ్చు. ఇవి మనస్సుకు ఉల్లాసం కలిగించే వేడుకలు. ఇందులో సమస్త జనులను ఆకర్షించే తోలుబొమ్మలాట సుప్రసిద్ధమైనది తోలుబొమ్మలాట వలెనే బహుళ ప్రచారం పొందినవి యక్షగానాలు అనే వీధి నాటకాలు. ఈ నాటకాలు ఆడేవారిని జక్కులు అని పిలుస్తారు. భాగవతంలోని శ్రీకృష్ణలీలలు మొదలైన వానిని ఆడేవారిని భాగోతులు అని కూడా పిలుస్తుంటారు. ఇవన్నీ తెలుగువారి కళాభిరుచికి నిదర్శనాలు.

**ప్రశ్నలు**

అ. మన పల్లెలలో దేనికి వీడరాని చుట్టరికం ఉంది?

ఆ. ఆటపాటలు మనస్సుకు ఏమి కలిగిస్తాయి?

ఇ. యక్షగానాలు అనే వీధినాటకాలు ఆడేవారిని ఏమని పిలుస్తారు?

ఈ. భాగవతంలోని శ్రీకృష్ణలీలలు మొదలైనవానిని ఆడేవారిని ఏమని పిలుస్తారు‘

15. ఈ క్రింది గద్యాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానములు రాయండి. 4x2=8మా

వ్యాసమహర్షి సంస్కృత భాషలో మహాభారతాన్ని రచించారు. మహాభారతంలో మొత్తం 18 పర్వాలు ఉన్నాయి. తెలుగులో మహాభారతాన్ని కవిత్రయం అనువదించారు. కవిత్రయంలో మొదటివాడు నన్నయ రెండవవాడు తిక్కన, చివరివాడు ఎఱ్ఱన. తిక్కన మహాభారతంలో పదిహేను పర్వాలను అనువదించాడు. మహాభారతం పంచమవేదంగా కీర్తి పొందింది. నన్నయకు ‘ఆదికవి’ అనే బిరుదు ఉంది.

**ప్రశ్నలు**

అ. తెలుగులో ఆదికవి ఎవరు? ( )

ఎ. నన్నయ బి. ఎఱ్ఱన సి. తిక్కన డి. పోతన

ఆ. వ్యాసుడు మహాభారతాన్ని ఏ భాషలో రాశాడు ( )

ఎ. కన్నడ భాష బి. సంస్కృతభాష సి. తమిళభాష డి. తెలుగుభాష

ఇ. పంచమవేదంగా కీర్తిపొందిన గ్రంథమేది? ( )

ఎ. రామాయణం బి. మహాభాగవతం
సి. మహాభారతం డి. వేదాలు

ఈ. కవిత్రయంలో రెండవవాడు ఎవరు? ( )

ఎ. నన్నయ బి. తిక్కన సి. ఎఱ్ఱన డి. మల్లన్న

16. ఈ క్రింది పద్యాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానములు రాయండి. 4x2=8మా

చదువనివాడజ్ఞుండగు
చదవిన సదసద్వివేక చతురత గలుగున్
చదువగ వలయును జనులకు
చదివించెద నార్యులొద్ద జదువుముతండ్రీ!

**ప్రశ్నలు**

అ. చదువని వాడు ఏమగును?

ఆ. చదివిన ఏమి కలుగుతుంది?

ఇ. “చదువు” దీనికి లఘువు, గురువులను గుర్తించండి.

ఈ. ఎవరి వద్ద చదివిస్తానంటున్నాడు.

SCERT-AP

17. ఈ క్రింది పద్యాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించండి. 4x2=8మా

మఱవ వలె గీడు నెన్నడు
మఱవంగా రాదు మేలు మర్యాదలలో
దిరుగవలె సర్వజనములఁ
దరిఁ బ్రేమన్ మెలగవలయు ధరణి కుమారీ!

**ప్రశ్నలు**

అ. దేనిని మరిచి పోవాలి. ( )

ఎ. కీడు బి. మేలు సి. మంచి డి. చెడు

ఆ. దేనిని మరువరాదు ( )

ఎ. మేలు బి. కీడు సి. తప్పు డి. ఒప్పు

ఇ. అందరి ఎడల ఎట్లా మెలగాలి ( )

ఎ. కోపంగా బి. మర్యాద సి. శాంతంగా డి. ఏదీకాదు

ఈ. ఈ పద్యం ఏ శతకంలోనిది? ( )

ఎ. వేమన బి. సుమతీ సి. కుమారీ డి. దాశరధీశతకం

## విభాగం – 3

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానములు రాయండి.** 6x4=24మా

18. మాట తిరుగలేని వారు ఎవరు? ఎందుకు అట్లా అని ఉంటారు?

19. "తల్లి దైవంతో సమానం" దీన్ని మీరెలా సమర్థిస్తారు?

20. రాయబారం అంటే ఏమిటి? యుద్ధ నివారణకోసం రాయబారిగా వెళ్ళేవారికి ఉండవసిన లక్షణాలు రాయండి.

21. "ధనం మూలం ఇదం జగత్" అనే మాటలో వాస్తవం ఎంత చర్చించండి.

22. ఎం.ఎస్. సుబ్బులక్ష్మి సినీ జీవితం గురించి తెల్పండి.

23. గౌతమ బుద్ధుని గుణాలను గురించి రాయండి.

## విభాగం – 4

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పదివాక్యాల్లో సమాధానం రాయండి.** 1x8=8మా

24. 'నవోదయం' అనే పాఠ్యాంశం ద్వారా నీవేమి గ్రహించావో రాయండి.

(లేదా)

మీరు చూసిన వివాహఘట్టాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

SCERT-AP

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పదివాక్యాల్లో సమాధానం రాయండి.** 1x8=8మా

25. రాతి బసవడు అసలు పేరు ఏమిటి? ఆయన విద్యాభ్యాసం ఎలా జరిగింది?

(లేదా)

జానపద నృత్య సంగీతాలలోని గొప్పదనం వివరిస్తూ వ్యాసం రాయండి.

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పదివాక్యాల్లో సమాధానం రాయండి.** 1x8=8మా

26. ఇతరుల మేలు కోరడం ఆవశ్యకతను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

వరకట్న దురాచారాన్ని రూపుమాపిన సంఘసంస్కర్తలలో మీకు తెలిసిన ఒకరిని అభినందిస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి.